# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర..

## డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం ప్రజోదయం ప్రతినిధి, అక్టోబర్ -17:** తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతి వారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పని చేసి రికార్డు సమయంలో విద్యు త్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.

## ప్రగతి రథచక్ర అవార్డుల్లో సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులు



**సత్తుపల్లి అక్టోబర్ 17 (ప్రజోదయం ప్రతినిధి)** రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికైన సత్తుపల్లి టీజీ ఆర్టీసీ డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మంలో కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్, ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం అవార్డులను అందించారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఉన్న డిపోలలో రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్రా అవార్డులను ఖమ్మం బస్టాండ్‌లో ఉత్తమ ఉద్యోగులకు అందజేశారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఈడి సోలోమన్ మరియు రీజినల్ మేనేజర్ ఏ సరిరాం, సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సమక్షంలో వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందజేసి దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారి అన్ని కేటగిరీలలో

జి బాలరాజు ఈ 826808 కండక్టర్

జి. విజయ రాణి ఈ 826374 కండక్టర్

కె ఉపేందర్ ఈ 827293 టీమ్ డ్రైవర్

కె ఎం కృష్ణ బ్యాడ్జి నెంబర్ 635 పీహెచ్బీ డ్రైవర్ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఖమ్మం రీజియన్ స్థాయిలో సత్తుపల్లి డిపోను ముందంజలో ఉండే విధంగా కృషి చేసి ఉత్తమ ఉద్యోగులకు ఎంపికైన ఉద్యోగులను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ప్రత్యేకంగా అభినందించారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు..

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం ప్రజోదయం ప్రతినిధి అక్టోబర్ -17:** ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు. మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు బీసీ హాస్టల్‌ను పరిశీలించిన ఎంఈఓ నివేదిత



**సత్తుపల్లి అక్టోబర్ 17 (ప్రజోదయం ప్రతినిధి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని బిసి బాలుర హాస్టల్ ను శుక్రవారం కల్లూరు మండల విద్య అధికారిణి నివేదిత పరిశీలించారు. వార్డెన్ శివానికు పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం ఏ ఐ కె ఎస్



**దమ్మపేట అక్టోబర్ 17 (ప్రజోదయం ప్రతినిధి):** తెలంగాణా రైతు సంఘం. ఏ. ఐ. కే ఎస్. దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో వరి ధాన్యం, పంట, కోతలు ప్రారంభం అయింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేయాలి. ప్రయివేటు వ్యాపారులకు. తక్కువ ధరకు రైతులు అమ్ముకోవాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం. వాగ్దానం చేసిన ప్రకారం అన్ని రకాల ధాన్యం నానికి క్వింటాలుకు. రూ. 500 00. బోనస్ ఇవ్వాలి.గతంలో రైతులు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి. బోనస్ పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దమ్మపేట తహశీల్దార్కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించి. తహశీల్దార్ భగవాన్ రెడ్డికి వినతి పత్రం అంద జేశారు.

# అక్రమ కేసులతో మీడియాను అడ్డుకోలేరు

**సాక్షి ఎడిటర్ పై కేసులు, భావ ప్రకటనల స్వేచ్ఛను హరించటమే**
**ఆంధ్ర సరిహద్దు మధిరలో మారుమోగిన జర్నలిస్టుల నిరసన గళం**
**సాక్షి ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తూ మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టులు**





**మధిర,అక్టోబర్ 17(ప్రజోదయం న్యూస్):** సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్ ధనంజయరెడ్డిపై కేసులు పెట్టడం అంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మిరియాల రమణ గుప్తా, మడుపల్లి గోపాలరావు, బెజవాడ రవిబాబు, చిత్తారు నాగేశ్వరరావు, తూమాటి నవీన్ రెడ్డి, కుంచం కృష్ణారావు, ఎన్ గోవింద్, ఆళ్ల కృష్ణ తదితరులు పేర్కొన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్బంధ విచారణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సాక్షి మధిర నియోజకవర్గ ఇన్చార్జి అట్లూరి సాంబిరెడ్డి, సాక్షి మీడియా డివిజన్ రిపోర్టర్ చేకూరి వినోద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ చానళ్లు, పత్రికా విలేకరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు, చానళ్లపై కేసులు పెట్టడం అంటే భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదాలను ఎత్తి చూపడమే మీడియా బాధ్యతని, అటువంటి మీడియాపై తమకు వ్యతిరేక వార్తలు రాస్తున్నారని ప్రభుత్వాలు కేసులు పెట్టడం గర్హనీయమన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని వెలికి తీయడమే మీడియా పని అని తెలిపారు. అటువంటి మీడియాపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధ విచారణను చేపట్టడం ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా మీడియాపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి దాడులు జరగకుండా పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, సాక్షి కార్యాలయాలపై దాడులను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాల స్వామి, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ధనిశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ.... సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మీడియాను అణగదొక్కాలని చూస్తే అంతే స్థాయిలో బలంగా లేచి నిలబడుతుందని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న మధిర నియోజకవర్గ కేంద్రంలో సాక్షిపై పెట్టిన కేసులను నిరసిస్తూ చేసిన ఆందోళన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. వివిధ సామాజిక వర్గాల నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, అఖిలపక్ష నాయకులు కదం తొక్కారు. అంబేద్కర్ సెంటర్ ప్రాంతమంతా జర్నలిస్టులు, ప్రజాసంఘాలు, అఖిలపక్ష నాయకులతో రద్దీగా మారింది. జర్నలిస్టుల ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా నిరసన కార్యక్రమం విజయవంతమైంది. మీడియాపై దాడులను అరికట్టాలి, కలానికి సంకెళ్లు సిగ్గు సిగ్గు, సాక్షి మీడియాపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి తదితర డిమాండ్ల తో చేసిన నినాదాలు మారుమోగాయి. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ భాను ప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త, సిపిఎం నాయకులు మందా సైదులు, పడకంటి మురళి, బిజెపి నాయకులు చిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, శివరాజు సుమంత్, బి ఆర్ ఎస్ నాయకులు అరిగె శ్రీనివాసరావు, వై వి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు మునుగోటి వెంకటేశ్వరరావు, తలుపుల వెంకటేశ్వర్లు, స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, తల్లపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాధవరపు నాగేశ్వరరావు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహా రావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, గంగవరపు వీరారెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, జేవీ రెడ్డి, మస్తాన్ రెడ్డి, ఉప్పెల సాంబిరెడ్డి, ఎన్.ఎస్.ఆర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శ్రీను, మేకల రాజా, కూరపాటి సురేష్, వివిధ పత్రికల, ఛానళ్ల జర్నలిస్టులు మిరియాల శ్రీనివాసరావు, గణేష్, శ్రీరామోజు యోగేష్, రావిరాల శశి కుమార్, తాళ్లూరి అప్పారావు, దుబాసి రాజేష్, కోట రాకేష్, వేముల నవీన్ కుమార్, కోట వెంకట్, టీ.రమేష్, రామారావు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్



**ఖమ్మం ప్రజోదయం ప్రతినిధి అక్టోబర్ 17** ప్రధాని మోడీ, రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు కోసం బిజెపి నాయకులు సమయం తీసుకోండి సీఎం నాయకత్వంలో అఖిలపక్షం ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధం సుప్రీంకోర్టు తీర్పు కాపీ వచ్చాక చర్చించి ఈనెల 23న క్యాబినెట్లో ఒక నిర్ణయం తీసుకుంటాం మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు దీపావళి కానుకగా 400 కోట్ల రూపాయల బోనస్ ప్రకటిస్తున్నాం. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంతోషం వ్యక్తం చేస్తున్నాను అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు పయనిస్తూ చెడుపై మంచి విజయం సాధించాలని కోరుకుంటూ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కట్టుబడి ఉంది. 100 సంవత్సరాల పైబడి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ సర్వే నిర్వహించాం. సర్వే వివరాలు తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపాము. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో స్థానిక ఎన్నికల సమయంలో స్థానిక సంస్థలలో 50% పెంచకుండా క్యాబ్ విధిస్తూ చట్టం తీసుకువచ్చింది. ఆ చట్టాన్ని తొలగిస్తూ ఆర్డినెన్స్ ఇచ్చాం. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపాము అని డిప్యూటీ సీఎం అన్నారు. బీసీ రిజర్వేషన్‌ల పై క్యాబినెట్ తీర్మానం చేసాం, సర్వే నిర్వహించాం, డెడికేషన్ కమిషన్ను నియమించాం, అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాం ఇలా అన్ని దశల్లో అవసరమైన చర్యలు చేపడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొన్ని నెలలుగా బీసీ చట్టం అమల్లోకి రాకుండా అడ్డుకుంటుంది అని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమే బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు దేశం మొత్తానికి తెలిసింది అన్నారు. రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి రాష్ట్రపతిని ప్రధానమంత్రిని కలుస్తామని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన కేంద్ర నుంచి అనుమతి ఇవ్వలేదు అని డిప్యూటీ సీఎం వివరించారు. బీసీలకు ఇచ్చిన హామీని తూచా తప్పక పాటించేందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి అన్ని పార్టీలను ఆహ్వానించగా దేశంలోని ఇతర పార్టీలన్నీ మద్దతు తెలియజేయగా కేవలం బిజెపి ఎందుకు అడ్డుపడుతుందని ప్రశ్నించారు. హైకోర్టు, సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసును గెలిచేందుకు దేశంలో అనుభవిజ్ఞులైన అభిషేక్ మను సింగ్వి, రవి వర్మ వంటి న్యాయ కోవిదులను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించి కొట్లాడిన సంగతి దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈ నెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని డిప్యూటీ సీఎం సీఎం తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర బిజెపి విభాగం అధ్యక్షుడు రామచంద్ర రావులు ప్రధాని మోడీ, రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు ఆమోదం కోసం సమయం తీసుకోండి, నాయకత్వం వహించండి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రం నుంచి అఖిలపక్ష పార్టీలు బిజెపి నాయకత్వంలో ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. మేము అడిగితే కేంద్ర పెద్దలు సమయం ఇవ్వడం లేదు అని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధితో ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కాఫీ రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈనెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటాం అని వివరించారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు చేయాలి..

### గోవిందు నరేష్ మాదిగ



**తుంగతుర్తి/ శాలిగౌరారం, అక్టోబర్ 17, (ప్రజోదయం ప్రతినిధి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు ఎందుకు నమోదు చేయలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శనను చేయడం జరిగింది. అనంతరం తహసిల్దార్‌కి పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నరేష్ మాదిగ మాట్లా డుతూ... దేశంలో దళిత ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, బిఆర్ గవాయిపై జరిగిన దాడి అనాగరికమైనదని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం కలిగిన వ్యక్తిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు .దాడి జరిగి 10 రోజులు కావస్తున్నా నేటికీ కేసు నమోదు చేయకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలనిడిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ, బట్ట శ్రీను మాదిగ, మాచర్ల ప్రతాప్ మాదిగ, బట్ట చిన్న సైదులు మాదిగ, తాటిపాముల జానయ్య మాదిగ, తాటిపాముల నరసింహా మాదిగ, బట్ట లింగ ప్రసాద్ మాదిగ, బట్ట సాయి, మాగి వెంకటేష్ మాదిగ, మాచర్ల ముత్తయ్య మాదిగ, బోడ యాకోబు, బట్ట శివ భిక్షం, వేముల సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్న దానం




**మధిర,అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)** మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ లెక్చరర్ మిట్టపల్లి పుల్లారావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి అనుముల జమలయ్య,అనుముల పుల్లారావు,మిట్టపల్లి స్వరూప రాణి జన్మదినోత్సవం సందర్భంగా మిట్టపల్లి పుల్లారావు గార్ల ఆర్థిక సహకారంతో అన్నదానకార్యక్రమం నిర్వహించబడినది. ఈకార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కుంచంకృష్ణారావు,చారుగుండ్ల నరసింహమూర్తి, కపిలవాయి జగన్మోహన్రావు, నేరెళ్ల శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు,బవిరిశెట్టి సాంబశివరావు, ఆత్మకూరి మల్లికార్జున రావు,వేములపల్లి ప్రసాద్, పల్లఫోతు గోపాలకృష్ణమూర్తి,లీలావతి, డోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న జరగనున్న తెలంగాణ బందుకు బీసీ జేఏసీ తన సంపూర్ణ మద్దతు ఇస్తుంది

### మేళ్లచెరువు బి సి మహిళా అధ్యక్షురాలు ఆలేటి నవ్య



**మేళ్లచెరువు/హుజూర్నగర్ (వుదయం ప్రతినిది):అక్టోబర్ 17:** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో బీసీ ముఖ్య లతో కలిసి పాత్రికేయుల సమక్షంలో మేళ్లచెరువు బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుఆలేటి నవ్య మాట్లాడుతూ.. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన బిల్లుకు హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని మరియు శాసనసభ ఆమోదించి ఈనెల 18న జరగనున్న తెలంగాణ బందుకు బీసీ జేఏసీ తన సంపూర్ణ మద్దతిస్తుందని తెలియజేశారు. గత ఏడున్నర దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులను పోజువా పార్టీలు హరించి వేస్తున్నాయని ముఖ్యంగా సమాజానికి అందులోను బీసీలకు జరుగుతున్న అన్యాయాలను న్యాయస్థానాలు కూడా పట్టించుకోవడంలేదని కనీసం సుప్రీంకోర్టు అయినా బీసీలకు అనుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశపడ్డాము కానీ 92 శాతం ఉన్న బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీలకు 50% రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటి? కేవలం 8 శాతం ఉన్న అగ్రవర్ణాలకు కూడా 50% రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి? అని ప్రశ్నించినా వారికి న్యాయం చేయకుండా కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకర సంఘటనగా భావిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మేళ్లచెరువు వార్డు అధ్యక్షురాలు కంచి అమ్మాజీ ,లంకమల్ల సీతమ్మ, కొలగాని శివ ,తోటచిన్న సైదయ్య, లంకమల్ల కామేశ్వరమ్మ ,పొలంకి శ్రీ కుమారి , బూసా కామేశ్వరమ్మ, పొట్ట శంబమ్మ,గోపిశెట్టి లక్ష్మమ్మ, పి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ విద్యాసంస్థలో ఘనంగా ఆరెంజ్ డే,దీపావళి వేడుకలు



**మధిర,అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)** భరత్ విద్యాసంస్థల్లో ఆరెంజ్ డే మరియు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ విద్యాలతా వెంకట రెడ్డి మాట్లాడుతూ ఆరెంజ్ రంగులో ఉండే క్యారెట్లు ఏ విటమిన్ కలిగి ఉండి కంటి చూపుకు ఎంతో మేలు చేస్తాయని, బత్తాయిలలో విటమిన్%జ% ఉండి రోగ నిరోధక శక్తి కి పని చేస్తుందని వాటిని ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాలని పిల్లలకు తెలియజేశారు.అలాగే ప్రజాకంటకుడు నరకాసురుడు అనే రాక్షసుణ్ణి వధించినటువంటి రోజును దీపావళిగా జరుపుకుంటారని ఆ వేడుకలు కూడా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి ఘనంగా నిర్వహించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జింకల కోటేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. టి. ఉమాదేవి, ఐఐటీ ఇన్చార్జెస్ కటికల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, ఆర్ట్ టీచర్,వి.పూజిత, ధనుష్ మేడం, ప్రశాంతి, లావణ్య మేడం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గర్మీ షరీఫ్ వేడుకలు..

### వేడుకల్లో పాల్గొన్న ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 17 ( వుదయం ప్రతినిధి)** రామవరం నాగయ్యగడ్డలో ఎండి మజీద్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జరిగిన గార్మి షరీఫ్ ఉత్సవంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గార్మి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న నాగయ్య గడ్డ వాసులకి ప్రోగ్రాం ఆర్గనైజ్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కుల మతా లకు అతీతంగా అందరూ కలిసి ఈ యొక్క గార్వి షరీఫ్ను నిర్వహించుకున్నందుకు చాలా ఆనందం గా ఉందని ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు.రామవరం నాగయ్య గడ్డ ముస్లిం సోదరు లు, అలాగే నాయకులు కార్యకర్తలు నాగయ్య గడ్డ ప్రాంత ప్రజలు భారీఎత్తున గార్మి షరీఫ్ ఉత్సవంలో పాల్గొని, అనంతరం భోజన పాల్గొన్నారు.

## వైయస్సార్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం




**మధిర,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుగా ఉన్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల రావు విమర్శించారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర వైయస్సార్ చౌరస్తా నందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్ర బందును జయప్రదం చేయాలని, బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు . కేంద్ర ప్రభుత్వంపై పోరాడతమని బిజెపి తీరును నిరసిస్తూ బంధు చేపడితే సంపూర్ణంగా సిపిఎం పార్టీ మద్దతు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. కేంద్రంతో పోరాటం చేస్తేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. రిజర్వేషన్ల కోసం బందు ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,పట్టణ, మండల కార్యదర్శిలు పడకండి మురళి, మందా సైదులు, అనుమోలు భాస్కరరావు, మల్లారం మాజీ సర్పంచ్ ఉపేందర్ రావు, నాయుడు శ్రీరాములు,రామ కిషోర్, ఎర్రిపోయిన రాము,షేక్ సుకూర్, షేక్ జానీ, శివయ్య, వెంకట నరసయ్య,పట్టణ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ తెలంగాణ రాష్ట్ర బంద్ ని విజయవంతం చేయండి



**దమ్మపేట అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్స్ కలిపిస్తూ ఇచ్చిన జిఓ ను రాష్ట్ర హైకోర్టు నిలుపుదల చేసిన కారణం గా అక్టోబర్ 18వ తేదీ, శనివారం తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు బంద్ కు పిలుపు ఇచ్చారు. ఈ బంద్ కి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతి పక్ష పార్టీలు కూడా మద్దతును ప్రకటించాయి. ప్రజలు స్వచ్ఛందంగా బంద్ కి సహకరించాలి అని దమ్మపేట ప్రజలకు, వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు, వ్యాపారస్తులకు శుక్రవారం బీసీ కులాల ప్రజలు తెలియచేశారు. బీసిలు చేసే బంద్ కు మద్దతుగా ప్రతీ సామాజిక వర్గ ప్రజలు సహకరించవలసినదిగా అని దమ్మపేట గ్రామ బీసి బంధువులు కోరారు.

## బీసీ సంఘాల బందుకు బిజెపి పార్టీ మద్దతు : కుంచం కృష్ణారావు, బిజెపి జిల్లా కార్యదర్శి



**మధిర, అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలని బిసి నాయకులు తలపెట్టిన బంద్ కార్యక్రమంలో మధిర టౌన్ మరియు రూరల్ నాయకులందరూ పాల్గొంటారని జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు తెలియజేశారు. బందుకు విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు హెూటల్లు వివిధ ప్రైవేట్ సంస్థలు, అందరూ బందుకు సహకరించాలని బిజెపి పార్టీ తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు, చిలువేరు సాంబశివరావు, డివిఎన్ సోమేశ్వరరావు, కొప్పు రావూరి రామ యోగేశ్వరరావు, రావులపల్లి కృష్ణ, చిట్యాల శేష్ కుమార్, మండల నాయకులు, బియ్యవరపు రామకృష్ణ, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, పగడాల నాగేంద్రబాబు, రవీంద్ర, మాధవ, దినకర్, రామకృష్ణ, రమేష్, గౌసిద్దీన్, ప్రభుదాస్.

## దమ్మపేట మండలంలోని పలు పాన్ షాప్ లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**దమ్మపేట అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని పలు పాన్ షాప్ లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేసి, నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించరాదు అని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలును చాక్లెట్ రూపంలో కానీ, సిగరెట్ రూపంలో కానీ విక్రయించినట్టయితే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు : సూరం శెట్టి కిషోర్



**మధిర,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ,బిజెపి పార్టీ నిరంకుశ వైఖరికి నిరసనగా బిసి సంఘాలు తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపునిచ్చారు. తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరపున గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంపూర్ణ మద్దతు తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు చక్రి, జింకల కోటేశ్వరరావు,ఆళ్ళ కృష్ణ, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# 18న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేద్దాం..

### కోదాడ నియోజకవర్గం బిసి యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ



భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను నేటికి పొందలేకపోతున్న వర్గం బీసీ సామాజిక వర్గం ...జనాభాలో ఎక్కువ మొత్తం 56శాతం ఉన్న బీసీలకు ఇంకా రాజ్యాంగ ఫలాలు అందకపోవడం దారుణమైన విషయం అని కోదాడ నియోజకవర్గం బిసి యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు.విద్యా,ఉద్యోగ రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబాటు తనం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.ఈ పరిస్థితిని ఎవరో వచ్చి మార్చలేరు. "మేమెంతో మాకంత" అనే గళంతో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి సిద్ధం కావాలి అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు మద్దతిస్తున్నా మన అణగారిన వర్గాలుగా మన రిజర్వేషన్లు ఎందుకు రావడం లేదు..?ఈ సమయంలోనే రాజకీయంగా బీసీ ఐక్యత చూపించాల్సిన బాధ్యత మనందరి మీద వుంది. విధిగా మనకు మనం స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని మన హక్కులను ప్రభుత్వాలకు తెలియజేయాల్సిన అవసరం వుంది.కావున విద్యా ,రవాణా, వ్యాపార సంస్థలు మన సమంజసమైన 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు పలుకుతూ సహకరించాలని కోరారు. కోదాడ పట్టణంలో శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18న కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా బీసీబందుకు మేధావులు, విద్యావంతులు, వ్యాపార వేత్తలు, పుర ప్రముఖులు,మహిళలు, యువకులు,పత్రిక మిత్రులు ఐక్యంగా నిలిచి ఈ బంద్ ని పూర్తిగా విజయవంతం చేయాలని సంకల్పిద్దాం రిజర్వేషన్లు సాధించేవరకు ఐక్యంగా నిలుద్దాం అని తెలిపారు. బీసీ రాష్ట్ర బందుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో. ఈ బంద్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. శుక్రవారం చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో ఆయన మాట్లాడారు.భారత దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారని, ఈ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగిందన్నారు.

# బీసీ రాష్ట్ర బందుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు

### ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి



రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో. ఈ బంద్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. శుక్రవారం చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో ఆయన మాట్లాడారు.భారత దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారని, ఈ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగిందన్నారు. ఉద్యోగ, విద్య, రాజకీయ పదవులలో కొంత భాగం లభించిందని, దానితో సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని తెలిపారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలని, దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ జరగాలన్నారు. ఈ నేపథ్యంలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు మామిడి శివ శివరాత్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### :వ్యాపార రంగాలలో యువత ముందుండాలి : టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ, అక్టోబర్ 17:** యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపార రంగాలలో యువత ముందుండాలని టిపిసిసి డెలిగేట్ బార్, అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన యువకుడు జూకూరి నాగసాయివర్మ ఆధ్వర్యంలో మన చద్దన్నం అల్పాహార సెంటర్ ను స్థానిక నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసినాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని అల్పాహార సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తను ఎన్నుకున్న రంగాల్లో మంచి క్వాలిటీతో ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించి తను ఎన్నుకున్న మార్గాన్ని కష్ట నష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగినప్పుడే ఆ రంగంలో సఫలీకృతం అవుతారని అన్నారు. మంచి ఆలోచనతో పాత కాలాన్ని గుర్తుకు వచ్చేలా అల్పాహార సెంటర్ ని ఏర్పాటు చేసిన నాగసాయి వర్మను అభినందించారు. వ్యాపారరంగంలో దినదినం అభివృద్ధి చెంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ జూకూరి నాగసాయివర్మ, షేక్ హర్షద్, కెవి రత్నం, రాజేష్, ప్రశాంత్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాష్ట్ర బందులో ప్రజలందరూ పాల్గొనాలి..

### డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**తుంగతుర్తి/ శాలిగౌరారం, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి):** నేటి తెలంగాణ రాష్ట్ర బందులో ప్రజలం దరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని బిసి ఉద్యమ నాయకుడు డాక్టర్" ఆలేటి శ్రీనివాస్ గౌడ్" ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...బీసీలకు న్యాయపరంగా రావాల్సిన వాటా రాకపోవడానికి నిరసనగా బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర బందులో పాల్గొని తమ నిరసనను తెలిపాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతియుత మార్గంలో నిరసనను తెలపాలని ప్రజలకు తెలిపారు.

# ఓసి ఛలో వరంగల్ జాతీయస్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి



నర్సంపేట అక్టోబర్ 17 వుదయం (ప్రతినిధి): ఓసి జేఏసీ అగ్రకుల పేదల సదస్సు జయప్రదం చేయాలని నర్సంపేట పట్టణం యందు రెడ్డి ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఓసి జేఏసీ రెడ్డి, వెలుమా, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడీ ల సమావేశం ఏర్పాటు చేసినారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వడ్డే చిరంజీవి, మేడవరపు కమలాకర్ రావు, శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఐనవోలు కృష్ణమూర్తి లు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మేము ఏ రాజకీయ పార్టీలకు ఏ కులాలకు వ్యతిరేకం కాదు అన్ని కులాలకు ఏ రకంగా నైతే రిజర్వేషన్లు ఇస్తున్నారో ఓసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని మరియు జనరల్ స్థానాలలో అందరికీ అవకాశం కల్పించాలని ఈ డబ్ల్యూ ఎస్ పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టి జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఓసీలకు కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన 30% రిజర్వేషన్ కల్పించాలని, జాతీయస్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర స్థాయిలో అమలుపరచాలని. ఈ డబ్ల్యూ ఎస్ పై జరుగుతున్న దుష్ట ప్రచారాన్ని ఆపు చేయాలని, కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలకు ఈ డబ్ల్యు ఎస్ ఆధారంగా పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. 19 అక్టోబర్ 2025 రోజు ఉదయం 10:30 గంటలకు వరంగల్ లో బిర్లా ఓపెన్ మైండ్ ఏసీ హాల్లో జరిగే ఓసి జేఏసి సదస్సుకు నర్సంపేట డివిజన్ నుండి ఓసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు జయపాల్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, ఎర్ర యాకుబు రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, ఎర్ర జగన్మోహన్ రెడ్డి, శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, వంగేటి గోవర్ధన్ గుప్తా, చకిలం కృష్ణమూర్తి గుప్తా, మేడవరపు కమలాకర్ రావు, ఐనవోలు కృష్ణమూర్తి, ముదుంబై మాధవాచార్యులు, చల్ల నరసింహారెడ్డి, బొమ్మనపెల్లి కేశవరెడ్డి, బుర్ర మోహన్ రెడ్డి, తొగరు మల్లారెడ్డి, మోతే తిరుపతిరెడ్డి, గోలి నరసింహారెడ్డి, వడ్డే చిరంజీవి, గుర్రాల రాఘవరెడ్డి, కట్కూరి జైపాల్ రెడ్డి, చెరుకు పెల్లి గోపాల్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, జంగా తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేటి బందును విజయవంతం చేయండి

## టిఆర్పి జిల్లా నాయకులు రవి పటేల్ పిలుపు.



అక్టోబర్ 17 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునివ్వడం జరిగింది టి ఆర్ పి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు జిల్లాలో టి ఆర్ పి పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న 65% మంది బీసీ ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు ప్రతి ఒక్కరూ పోరాటానికి సిద్ధం కావాలని రాజ్యాంగబద్ధంగా మనం హక్కులు సాధించుకోవాలంటే ప్రజా పోరాటాలే ప్రామాణికంగా ఉంటాయి కనుక స్వాతంత్రోద్యమం తెలంగాణ ఉద్యమం ఇప్పుడు బీసీ ఉద్యమం ఇందులో భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి వర్తక వ్యాపారులు విద్యాసంస్థలు ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు అందరు కూడా స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలో తమ ద్వంద వైఖరిని వీడి రాష్ట్రంలోని బీసీ ప్రజల కోసం అన్ని పార్టీలు నిజాయితీగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి షెడ్యూల్ 9 అమలు జరిగే విధంగా రాజ్యాంగ సవరణ గవర్నర్ ఆమోదం తర్వాత పార్లమెంటులో ఆమోదించుకొని బీసీలకు హక్కుగా రావలసిన 42 శాతం రిజర్వేషన్ కోసం నిజాయితీగా పోరాటాలు చేస్తేనే మిమ్మల్ని ప్రజలు విశ్వసిస్తారు లేదంటే బొంద పెడతారు జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు పెద్ద ఎత్తున రేపటి బందును విజయవంతం చేయాలని రవి పటేల్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్ సామల చంద్రశేఖర్ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి!

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) :ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వేలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ), పీచర లోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు. మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన, స్థానిక తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతు ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరి

## వ్యవసాయ అధికారి నడి కూడా.

పరకాల అక్టోబరు 17 (వుదయం ప్రతినిధి ):వానాకాలం -2025 కి సంబంధించి సర్వే నెంబర్ వారీగా నమోదు చేయబడిన పంటల నమోదు వివరాల జాబితాను మీ యొక్క గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సంబంధించిన క్లస్టర్ ఏఈవోలు శుక్రవారం రోజున నడికూడా, పులిగిల్ల, కంటాత్మకూర్, చర్లపల్లి గ్రామపంచాయతీల యందు అంటించడం జరిగింది. మిగిలిన గ్రామాలలో కూడా ఇదేవిధంగా రాబోవు రెండు మూడు రోజులలో అంటించడం జరుగుతుంది.కావున రైతు సోదరులు మీ యొక్క పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలంటే కచ్చితంగా మీ యొక్క సర్వే నెంబర్లలో మీరు వేసుకున్న పంట నమోదు చేశారో లేదో చెక్ చేసుకోగలరు.అదేవిధంగా ఎలాంటి తప్పుగా నమోదు చేసి ఉంటే వెంటనే సంబంధించిన ఏఈఓ లను సంప్రదించి సరి చేసుకోగలరు. అదేవిధంగా పత్తి పంట ఉత్పత్తులను సిసిఐ (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రం నందు విక్రయించదలచిన పత్తి వేసినటువంటి రైతులు తమ యొక్క మొబైల్ నెంబర్ తప్పుగా ఉన్నట్లయితే లేదా వాడుకలో లేనట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద కరెక్ట్ నెంబర్ సరి చేయించుకోగలరు. లేని ఎడల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం నందు మీ యొక్క వివరాలు చూపబడవు. కావున పత్తి పంట అమ్ముకోదలచిన రైతులు తమ యొక్క వాడుకలో ఉన్న మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించుకోగలరు.మొబైల్ నెంబర్ నమోదు చేయించుకొనుట కొరకు రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు మరియు తమ యొక్క మొబైల్ నెంబరు ను వెంట తీసుకొని వెళ్లగలరు. రైతులు మొబైల్ నెంబర్ నమోదు చేయించుకునే సమయంలో రైతు యొక్క మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది కావున తప్పనిసరిగా మొబైల్ ఫోన్ ను వెంట తీసుకొని మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు.

# పీఎం జూగా పథకంతో ప్రతి గిరిజన గ్రామానికి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు

- ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్



ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): పీఎం జూగా పథకంతో ప్రతి గిరిజన గ్రామానికి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాజీ తండా గ్రామ అధ్యక్షుడు అజ్మీరా రమేష్ నాయక్ తెలిపారు. మండలంలోని నాజీతండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జూగా పథకంలో ప్రతి తండాలో విద్యుత్ కాంతులు వెలిగించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పిఎం జుగా పథకం తీసుకు వచ్చినట్లు తెలుపుతూ ఇట్టి పథకమును ప్రతి గిరిజన తండాలోని గిరిజనలు ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే పలు గిరిజన గ్రామాలలోని ఈ పథకం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యువకులు వెంకటేష్, బాలాజీ, దినేష్, వాగ్య, సాధు, కిషన్, వీరు, రమేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐపై దాడిని ఖండిస్తూ బ్యానర్ తో ర్యాలీ నిరసన



రాయపర్తి అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై కోర్టు హాల్ లో జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వారికి ర్యాలీగా నినాదాలు చేస్తూ స్థానిక తహసిల్దార్ ఎం శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఐత రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అత్యునత రాజ్యాంగ మీద దాడి జరిగినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు వశపాక కుమార్, గారే బిక్షపతి, అయిత యాకూబ్, చెడుపాక నాగేష్, యాకయ్య వెంకన్న సమ్మయ్య సారయ్య కొమురయ్య వీరయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన కెమాలస్ క్షేత్ర ప్రదర్శన



పరకాల అక్టోబరు 17 (వుదయం పరకాల): మండలం నాగారం గ్రామానికి చెందిన పోతురాజు భద్రయ్య మిరప తోటలో కెమాలస్ అర్ధ ఎకరాకు స్ప్రే చేయించారు.వాడిన 8 రోజుల తరువాత క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.రైతుల నేరుగా కెమాలస్ వాడిన పొలాన్ని మరియు వాడని పొలాన్ని పరిశీలించి ,కెమాలస్ వాడిన పొలం లో ఆకు తినే పురుగు మరియు రసం పీల్చే పురుగులు లేకుండా నివారణ అయ్యి కొత్త చిగురు రావడం గమనించారు.కెమాలస్ వాడిన పొలాన్ని చూసి వచ్చిన 150 మంది రైతుల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి గారు, సి. సి. ఎం. శివేష్ రెడ్డి , నవత డిస్ట్రిబ్యూట్ నాగుర్ల వేంకటేశ్వర్లు మరియు రిటైలర్లు పాల్గొన్నారు.ప్రతినిధులు మండల కిరణ్ పీల్లెల శివసాయి,ఎంబాడి పరమేష్ లు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోని సన్మానించిన కార్యాలయ సిబ్బంది



పరకాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గా పూర్తి బాధ్యతలు స్వీకరించిన రామ రామకృష్ణని శాలువాతో స్వాగతం పలికి అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన కార్యాలయ సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సరోజన ఈసీ రజినీకాంత్ పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, నర్సింగం, టీఏ ఈసీ లు కుసుమ,స్వప్న,రాధిక ఎస్ఏ ఎస్ఏరాములు, మరియు కార్యాలయ సహాయకులు గోవింద్ నవీన్ కుమార్ దొంతుల రాజేందర్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రకాష్ సాగర్ మరియు అభిరామ్ సాయి కృష్ణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ న్యాయబద్ధమైనది

## అక్టోబర్ 18" న జరిగే బంద్ కు పూర్తి మద్దతు.

## రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్), ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్:



భూపాలపల్లి ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ కు ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక విమలక్క ,రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్), ఏఐఎఫ్టియు లు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ. గడిచిన డెబ్బై ఎనిమిదేండ్ల భారత దేశ స్వాతంత్రంలో శోషిత జనసమూహానికి ఏమీ న్యాయం జరకపోగా ఇంకా వీడితులుగా మిగిలిపోయారనీ,కేంద్రంలోని భాజపా సర్కారు మొదటి నుంచి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంటూనే వస్తుందనీ,పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య అంతరాలను సృష్టిస్తూనే ఉన్నారనీ,దేశంలో భాజపా సర్కారు ఇప్పటికీ కుల గణన జరపకుండా న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్లను బీసీ,ఎస్ సి,ఎస్ టీ, మైనార్టీలకు అందకుండా చేస్తున్నదనీ,భాజపా సర్కారు కూలాల మధ్య చిచ్చుపెట్టడానికి ఈ డబ్లూ ఎస్ రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు అన్యాయం చేసిందనీ, ఏ పార్లమెంటరీ రాజకీయ పార్టీలైన గడిచిన డెబ్బై ఏళ్లుగా ఎన్నికల తంతులో ఇచ్చిన బూటకపు హామీలు ప్రజలని మభ్యపెట్టడానికేనని,అయితే తెలంగాణ రాష్ట్రంలో 2023 లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఇచ్చిన హామీలో భాగంగా 42శాతం రిజర్వేషన్ లను ప్రవేశపెట్టిందనీ,దీని కోసం జీఓ 9 తీసుకొచ్చిందనీ,కేంద్రానికి ఆర్డినెన్సు కూడా పంపిందనీ,భాజపా సర్కారు ఫాసిస్టు పాలనలో బీసీలను అణచడం కోసం బీసీ ఆర్డినెన్సును అడ్డుకుందనీ, తక్షణమే బీసీ ల 42 శాతం బిల్లును షెడ్యూల్డ్ 9 లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక డిమాండ్ చేస్తుందనీ,ఈ నెల 18 న జరిగే బంద్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని చంద్రగిరి శంకర్ తెలిపారు.

# అక్రమంగా టేకు కలప తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



వెంకటాపురం అక్టోబర్ 17 (వుదయం ప్రతినిది): అడవులను పెంచడం వల్ల మానవాళికి ఆయుష పెరుగుతుందని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు,చెట్లను నరకొద్దని ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేస్తున్నప్పటి,స్మగ్లర్లు మాత్రం అటవీ అధికారులకళ్ళుగప్పి య దేచ్ఛగా విలువైన చెట్లను నరికి సొమ్ముచేసుకుంటున్నారు.ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని ఎదిర సెక్షన్ శుక్రవారం తెల్లవారుజామున ట్రాక్టర్ పై అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లను నమ్మదగిన సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవంశీ ఎదర సెక్షన్ అధికారులను,సిబ్బందిని అప్రమత్తం చేసి కొత్తపల్లి రోడ్డు క్రాస్ వద్ద అడవి నుంచి బయలుదేరిన ట్రాక్టర్ ను అటవీశాఖ అధికారులు స్వాధీనం పరుచుకోవడం జరిగింది. ఆ ఆకస్మిక దాడితో కలప దొంగలు అడవుల్లోకి పరారయ్యారు.ట్రాక్టర్ ను కలపతో సహా వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు.ఈ ఘటనపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవంశీ మాట్లాడుతూ..కలపను స్వాధీనం చేసుకొని కేసు నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని తెలిపారు.ఈ దాడిలో ఎదర సెక్షన్ ఆఫీసర్ జై సింగ్,బీట్ ఆఫీసర్లు వసంత్,చంద్రహాసన్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి బీసీ రిజర్వేషన్ బందును విజయవంతం చేయాలి

## లంబాడి జేఏసీ అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్



ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై లంబాడి జేఏసీ కన్వీనర్ గుగులోతు కిషన్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జెఏసి పిలుపు మేరకు శనివారం ప్రకటించిన బందును విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా జేఏసీ నాయకులు గుగులోతు రామస్వామినాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, భూక్యా వెంకన్ననాయక్, జాటోత్ బాలునాయక్, గుగులోతు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణ ఫర్టిలైజర్ ను సందర్శించిన నేషనల్ ఫర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిదులు



పరకాల అక్టోబరు 17 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్, షాపును ఎన్ ఎఫ్ ఎల్ నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు ఆర్ఎం. వంశీకృష్ణ మరియు సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ శుక్రవారం రోజున అరుణ ఫర్టిలైజర్ ను సందర్శించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి యూరియాని సమృద్ధిగా సప్లై చేస్తూన్న తరుణంలో పరకాల నియోజకవర్గ రైతులు నేషనల్ ఫర్టిలైజర్స్ ప్రతినిదులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ తమకు యూరియా ని అందుబాటులో ఉంచాలని కోరుతూ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# బీసీ 'బంద్' కు టీడీపీ మద్దతుహా

- మండల అధ్యక్షుడు బైన భిక్షపతి



పెద్దవంగర, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధన కోసం తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ నేడు తలపెట్టిన రాష్ట్ర బంద్ కు టీడీపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం వాటా అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సరైన వాటా ఇవ్వకుండా సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే లబ్ధిదారులకు ఎలా చేరుతాయని ప్రశ్నించారు? జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే అట్టడుగు స్థాయి నుంచి విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకోవాలని, వెంటనే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

# జీపీ సిబ్బందికి యూనిఫాం అందజేత



పెద్దవంగర, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): పెద్దవంగర గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రత్యేకాధికారి బుధారపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీపీ సిబ్బందిని ప్రజలు సులభంగా గుర్తించేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు యూనిఫాం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విధుల పట్ల నిబద్ధతను పెంపొందించడంలో యూనిఫాం కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. జీపీ సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కారోబార్ కుమారస్వామి, జీపీ సిబ్బంది సిద్ధు, ఎల్లమ్మ, యాకమ్మ, సామంచ, రజిత, చంద్రయ్య, సాయి, సత్తయ్య, రాజు పాల్గొన్నారు.

# పూర్తయిన ఈజీఎస్ పనుల బిల్లులను వెంటనే చెల్లించాలి

### మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గంలో పూర్తయిన ఈజీఎస్ పనుల బిల్లులను తరిత గతిన మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఎందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క బిల్లుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు అలాగే జగిత్యాల నియోజకవర్గం లో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన తెలియజేశారు

# మంత్రి లక్ష్మణ్ కుమార్ ని సన్మానించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల దరఖాస్తుల సీవీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నరసింహారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు



కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరూ నామినేషన్లు దాఖలు చేశారు జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ డిపార్ట్మెంట్ కు కూడా అవకాశం ఉండటంతో జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవికి చెరుకు సమ్మయ్య జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు ఇట్టి నామినేషన్ ప్రక్రియ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జయరాజన్ కు చెరుకు సమ్మయ్య అధ్యక్ష పదవి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు ఇక్కడి జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రతి ఒక్క కార్యకర్తతో ఐదు నిమిషాల సమయం కేటాయించి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుంటున్నారు ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

### ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

### శుక్రవారం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమావేశం

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు గన్నీ బ్యాగుల వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు ప్యాడీ క్లీనర్లు ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కాంట చేయాలని ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని తెలిపారు 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం నగదు బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలన్నారు దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల ధాన్యం రవాణా ఏర్పాట్లు ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన పై చర్యలు తీసుకోవాలన్నారు దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలన్నారు సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని సన్న రకం దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ డిసిఓ మనోజ్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి డిఎం జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

మరికల్ అక్టోబర్ 17( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర బంద్ విజవంతం చేయాలని మరికల్ అఖిలపక్షం సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో వారు మాట్లాడుతు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయమైన డిమాండే అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేంద్రప్రభుత్వం పార్లమెంట్ లో చట్టం అమలు అయ్యేలా చూడలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర బంద్ కు బిసి బందువులు రాజాకీయలకు అతితంగా పెద్ద సంఖ్యలో పాల్గోని విజవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రాజేష్,బసంత్ కుమార్, రవికుమార్, శివకుమార్,తిరుపతయ్య, కె నారాయణ, గణేష్, గోవర్ధన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన కొమ్మిరెడ్డి లింగారెడ్డి



కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జిల్లా అధ్యక్ష పదవి ఎన్నిక కొరకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు జగిత్యాల జిల్లాకు కేటాయించగా శుక్రవారం జగిత్యాల పట్టణంలో ఏబి కన్వెన్షన్ హాల్లో ఏఐసిసి పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ జయరాజన్ కాంగ్రెస్ పార్టీ నేతల నుండి పదినిమిషాలు ఏకాంతంగా మాట్లాడి దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవికి మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి దరఖాస్తు చేసుకోగా అతని వెంట గంగోని బాలయ్య రేంజర్ల అజయ్ కుమార్ పుప్పాల బన్నీ మధు నాయక్ మల్లేష్ యాదవ్ జనార్ధన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# జయ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు




కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జయ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు



జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలలో ఓల్డ్ హై స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభ ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారిని చంద్రకళ తెలిపారు శుక్రవారం విడుదల చేసిన ప్రకటన లో ఓల్డ్ హైస్కూల్ కు చెందిన విద్యార్థి శివకుమార్ కబడ్డీలో అక్షిత్ కబడ్డీ లోఎంపికై రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ ను ప్రదర్శించనున్నారని ఎంఈవో పేర్కొన్నారు రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థులను ఎంఈవో చంద్రకళ పిడి శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆనందరావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ శ్రీనివాస్ సురేందర్ మల్లి ఖార్జున్ పద్మ విద్యాదేవి సంజీవయ్య అరుణ రజని రాజేష్ చంద్రయ్య లు విద్యార్థులను అభినందించారు

# సాంస్కృతిక సంబరాలు జయప్రదం చేయండి




తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రావారిపాలెం అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): మండలం, లోని బోడెవాండ్లపల్లి పంచాయతీ పెట్రోల్ బంకు దగ్గర దీపావళి పండుగా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో దళిత డప్పు కళాకారుల సంఘం వారిచే ఈ నెల 18,19 తేదీన సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని డప్పు కళాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి పాటూరు రెడ్డప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ స్థాయిలలో ఉన్న మండల అధికారులు ప్రముఖ నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. డప్పు కళాకారులు తమ తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి జయప్రదం చేయాలని కోరారు. అలాగే రాబోయే ప్రభుత్వ పథకాల ప్రచార బృందాలలలో నైపుణ్యం కలిగిన కళాకారులు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వారిని శిక్షించాలి.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): పద్మభూషణ్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై 7 తేదీన జరిగిన దాడిని ఖండిస్తూ మండల డిప్యూటీ తాసిల్దారి వారికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, నియోజవర్గ ఇన్చార్జి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది %వ% ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి న్యాయ విచారణ చేయాలని కోరడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నియోజవర్గ ఇన్చార్జి అంజి పల్లెపాకు నాగరాజు, సీనియర్ నాయకులు ఓబులేసు, నాగార్జున లోకేష్ ,శేఖర్ ,అనిల్ ,పరంధామ వెంకటరమణ, శ్రీనివాసులు, భరత్,శ్రీకాంత్ ,తదితరులు పాల్గొనడం జరిగినది.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు చేసిన చేదలు సత్యనారాయణ



కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జయకుమార్ కు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం దరఖాస్తును అందజేశారు అనంతరం చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు గతంలో తాను అధ్యక్ష పదవి కోరిన పార్టీ ముఖ్య నేతలు ఇతరులకు అవకాశం ఇవ్వాలని కోరడంతో అప్పుడు వారికి అవకాశం ఇవ్వడం జరిగిందని కానీ ప్రస్తుతం బీసీ వాదం ఎక్కువగా ఉన్నందున బీసీ అయిన తనకు అవకాశం ఇవ్వాలని ఇట్టి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని జయకుమార్ ను కోరినట్లు తెలిపారు

# బీసీ బంద్ ను విజయవంతం చేద్దాం

### -టీబిసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసి తేది 18 శనివారం రోజున తలపెట్టిన తెలంగాణ బంద్ జగిత్యాల జిల్లాలో జయప్రదం చేయాలని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు శుక్రవారం జిల్లా కేంద్రంలో టీబీసీ జేఏసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ తో బీసీ బిల్లు కు చట్ట భద్దత కల్పించాలని డిమాండ్ చేశారు ఎస్ ఎల్ పి పై సుప్రీం కోర్టు తాజా నిర్ణయం దురదృష్టకరమన్నారు ఇట్టి బంద్ లో బీసీ లు పార్టీలకతీతంగా పాల్గొని బీసీ ల సత్తా ఏమిటో చూపించాలన్నారు ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్ కార్యదర్శి ములస్తం శివప్రసాద్ ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు విద్యార్థి జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి లీగల్ సెల్ అధ్యక్షులు కే రఘునందన్ మీడియా కన్వీనర్ గంగాధర్ జిల్లా డివిజన్ మండల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేత

### -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులకు పక్రుద్దీన్ రామ్ కేతువురి వెంకటేష్ ఎంఏ బాసిత్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలతో కలిసి దరఖాస్తును అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు అందజేసినట్లు జువ్వాడి నర్సింగ రావు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలపై సమీక్ష సమావేశం



జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 2025 ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి ఇప్పటివరకు జరిగిన 40 చిన్నపిల్లలు మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఇట్టి సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్ కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి ఎక్కువగా ప్రీ టర్మ్ డెలివరీలు కవల పిల్లలలో ఎక్స్ట్రీమ్ లో బర్త్ వెయిట్ కారణంగా చనిపోయారని వీరికి ఎం సి హెచ్ లో వెంటిలేటర్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే నివారించవచ్చునని తెలిపారు ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చి తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలను పడుకోబెట్ట వలనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సెలింగ్ చేయవలెనని ఆదేశించారు ఇలా చేయడం వల్ల చాలా వరకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చును సూచించారు ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఎ శ్రీనివాస్ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి డాక్టర్ అర్చన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్ మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ హెచ్ఈఓ రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు